కళ్ల కలక.. అప్రమత్తత అవసరం!

- అంటు వ్యాధే.. ప్రమాదకరం కాదు
- జాగ్రత్తలు పాటించాలి
- కంటి వైద్య నిపుణుల సూచన


బోధన్ ఆస్పత్రిలో మహిళను పరీక్షిస్తున్న వైద్యురాలు

బోధన్: జిల్లాలో కళ్ల కలక వైరస్ వేగంగా విజృంభిస్తోంది. అంటు వ్యాధి కావడం, రోజురోజుకు రోగుల సంఖ్య భారీ సంఖ్యలో పెరగడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగైదు రోజులుగా బోధన్ జిల్లా ప్రభుత్వాస్పత్రిలో 400కు పైగా రోగులు చికిత్స కోసం వచ్చారని సమాచారం. అలాగే స్థానిక లయన్స్ కంటి ఆస్పత్రికి సైతం రోగులు గణనీయ సంఖ్యలో వస్తున్నారు. చిన్నా, పెద్ద వయస్సు తేడాలేకుండా, ముఖ్యంగా విద్యార్థులు ఈ వ్యాధి బారినపడుతున్నారు.

వాతావరణ మార్పులే కారణం..

వర్షాకాలం సీజన్‌లో కళ్ల కలక సాధారణంగా వ్యాప్తి చెందుతోంది. వాతావరణంలో మార్పుల కారణంగా బ్యాక్టీరియా, వైరస్ ఉధృతి పెరిగి కళ్లపై ప్రభావం చూపుతోంది. కళ్ల కలకను వైద్య పరిభాషలో కంజక్టివ్ వైటీస్' అంటారు. కంటిలో ఉండే తెల్లభాగం, కనురెప్పల ఉపరితలం కంజంక్టివా అనే పొరతో కప్పబడి ఉంటుంది. ఈ పొర వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల ఎర్రబడటాన్నే కళ్ల కలక, పింక్ ఐ అంటారు.

లక్షణాలు ఇవే..

బ్యాక్టీరియా, వైరస్ వల్ల సోకే కళ్ల కలక వ్యాధిగ్రస్తులకు కళ్లు ఎర్రబడి నీళ్లు కారుతాయి. మంట, నొప్పి, ఇసుక పోసినట్టు కంట్లో దురద ఉంటుంది. రెప్పలు ఉబ్బుతాయి, రాత్రి నిద్రపోయి తెల్లవారే సరికి కంటి రెప్పలు అంటుకుపోతాయి. వెలుతురు చూడటం కష్టంగా ఉంటుంది. కళ్లలో పూసులు వస్తుంది. ఇది అంటు వ్యాధి కావడంతో ఇతరులకు అంటుకుంటోంది. వారం రోజుల నుంచి మూడు వారాల్లో తగ్గిపోతుంది. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించాలని, ప్రమాదకరమేమి కాదని వైద్యులంటున్నారు. నవజాత శిశువులు, నెలలోపు వయస్సు ఉన్న పిల్లలకు వస్తే ప్రమాదకరంగా మారుతోందంటున్నారు.

వైద్యుల సలహాలు..

ఈ వ్యాధి సోకినవారు భౌతికదూరం పాటించాలి. ఇంటి నుంచి బయటకు రాకూడదు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. నాటు వైద్యం చేయరాదు. వైద్యులు సూచించిన ఐడ్రాప్స్, యాంటి బయోటిక్ ట్లాబెట్లు వాడుకోవాలి. వ్యాధిగ్రస్తులు వినియోగించిన ఏ వస్తువులు ఇతరులు వాడుకోకూడదు. కళ్ల తరచు శుభ్రంగా కడుక్కోవాలి. రోగ నిరోధకశక్తి పెంచే క్యారెట్, ఆకుకూరలు, కూరగాయాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలి.

జాగ్రత్తలు పాటిస్తే తగ్గుతుంది



కళ్ల కలక ప్రమాదకరమేమి కాదు. జాగ్రత్తలు పాటిస్తే సులభంగా తగ్గుతోంది. యాంటిబయోటిక్ ఐ డ్రాప్స్, టాబ్లెట్‌లు వాడితే సరిపోతుంది. బోధన్ జిల్లా ఆస్పత్రికి నాలుగు ఐదు రోజులుగా రోగుల సంఖ్య పెరుగుతు వస్తోంది. ముఖ్యంగా బ్యాక్టీరియా, వైరస్‌ల వల్ల కళ్ల కలక వ్యాధి వస్తుంది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలి.

– స్వప్న, కంటివైద్యురాలు, బోధన్ జిల్లా ప్రభుత్వాస్పత్రి

34 అంశాలకు ఏకగ్రీవ తీర్మానం



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పండిత్ వినీత.. బోధన్‌లో మౌనం పాటిస్తున్న అధికారులు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో సభ్యులు 34 అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. 22వ వార్డు కౌన్సిలర్ అర్షితబేగం తమ వార్డుకు నిధులు కేటాయించకపోవడంతో సమావేశాన్ని బహిష్కరించారు. బీజేపీ కౌన్సిలర్‌లు మాట్లాడుతూ.. నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌షేక్‌మున్ను, కమీషనర్ ప్రసాద్‌చౌహన్, కౌన్సిలర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

బోధన్‌లో 19అంశాలకు..

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు 19 ఎజెండా అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అంతకుముందు నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ పెర్క సంగీతకు సంతాపం ప్రకటించి, మౌనం పాటించారు. అనంతరం నూతనంగా బోధన్ ఆర్డీవోగా బాధ్యతలు తీసుకున్న రాజాగౌడ్‌ను సన్మానించారు. కమిషనర్ ఖమర్ అహ్మద్, డీఈ లింగంపల్లి శివానంద, వివిధ పార్టీల కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

గుజరాత్ తరహా ప్యాకేజీ ఇప్పించాలి


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేల్పూర్: బీజేపీ నాయకులకు రైతులపై చిత్తశుద్ధి ఉంటే గుజరాత్‌లో వరదల వల్ల నష్టపోయినపుడు ఇచ్చిన రూ. 2వేల కోట్ల ప్యాకేజీని ప్రస్తుతం తెలంగాణాకు కేంద్రం చేత ఇప్పించాలని వేల్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వేల్పూర్‌లోని మంత్రి ప్రశాంత్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆదివారం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు వేల్పూర్, మోతెలో చేసిన పర్యటన రైతులపై ప్రేమతో చేసింది కాదని, కేవలం రాజకీయ లబ్ధికోసమే పర్యటించారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణాలో రైతులకు కల్పించిన సౌకర్యాలను చూసి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. వరద ముంపుకు గురైన కుటుంబాలకు తక్షణమే మంత్రి ప్రశాంత్‌రెడ్డి నిత్యావసర సరుకులు, రూ. 2500 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారన్నారు. నాయకులు మిట్టపల్లి మహిపాల్, రాకేశ్‌చంద్ర, సామ మహిపాల్, రేగుల్లరాములు, జైడి నాగధర్‌రెడ్డి, బోజపల్లి సురేష్, గడ్డం నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటపై అడవి పందుల దాడి

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని రెంజెర్ల మహేంధర్ అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంటపై ఆదివారం అర్ధరాత్రి అడవి పందులు దాడి చేసి పంటను నాశనం చేశాయి. సోమవారం ఉదయం పంట చేనుకు నీరు పెట్టేందుకు వెళ్లిన బాధిత రైతు పంటను చూసి ఆవేదన వ్యక్తం చేశాడు. అర ఎకరం పంటకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



బోధన్: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తపస్ (తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ ఏవో ముంతాజుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. పీఆర్‌సీ కమిటీ వేసి, వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాయకులు కర్, రమాదేవి, నగేష్, వనిత, వెంకటరత్నం, కృష్ణ ప్రసాద్, భగత్, గంగారాం పాల్గొన్నారు.

మొక్కలను నాటడం బాధ్యత



పిప్రిలో మొక్కలు నాటుతున్న బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ సభ్యులు.. మాక్లూర్ మండలంలో..

పెర్కిట్(ఆర్మూర్): పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం కోసం మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా బజరంగ్‌దళ్ సంయోజక్ బచ్చేవాల్ రణధీర్ అన్నారు. బజరంగ్‌దళ్ సేవాసాప్త వృక్షరూపణ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన పిప్రి లింగమయ్య గుడి ఆవరణలో మొక్కలను నాటారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి నూకల యోగేష్, సుంకం అజయ్, స్వామి, రంజిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్ వద్ద గల విజయ్ రూరల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ పుష్పరెడ్డి, రీజనల్ మేనేజర్ శంకర్ హెమారాం ఆధ్వర్యంలో కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి హజరై మాట్లాడారు. అనంతరం మొక్కలను నాటారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



రెంజల్(బోధన్): బందల్ల రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని స్థానిక రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కుల సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కొనసాగాయి. మాలమహానాడు ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు రైతులకు మద్దతుగా దీక్షల్లో పాల్గొన్నారు. నాయకులు ఆనంద్, రవి, గంగాదర్, కృష్ణ, సుధాకర్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

గురుకుల అభ్యర్థులకు కోరిన సెంటర్లు కేటాయించాలి

కమ్మర్‌పల్లి: గురుకుల ఉద్యోగాల కోసం పరీక్ష రాయనున్న అభ్యర్థులు కోరుకున్న సెంటర్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి బి.వేణుగోపాల్‌యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గురుకులాల్లో డిగ్రీ, జూనియర్ లెక్చరర్ల టీజీటీ, ఫిజికల్ డైరెక్టర్ తదితర 9రకాల ఉద్యోగాలకు ఆన్‌లైన్ వేదికగా నిర్వహించే పరీక్షలు ఒక్కో పరీక్ష ఒక్కో జిల్లాకు సెంటర్లను కేటాయించడం ప్రభుత్వ అనాలోచిత నిర్ణయమన్నారు. పరీక్షల నిర్వహణలో కేసీఆర్ ప్రభుత్వం చేతగానితనం గురుకుల రిక్రూట్‌మెంట్ సెంటర్లు కేటాయింపుతో బయట పడిందన్నారు. తక్షణమే గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు.

గ్రామాల్లో కేంద్ర బృంద సభ్యుల పర్యటన

రెంజల్(బోధన్): మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో కేంద్రబృందం సభ్యుడు వెంకటేశ్ సోమవారం పర్యటించారు. గ్రామంలో చేపట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాల పనులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయనను పాలకవర్గం సభ్యులు సత్కరించారు. ఎంపీడీవో శంకర్, సర్పంచ్ సునీత పాల్గొన్నారు.

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామాన్ని కేంద్ర బృంద సభ్యుడు ప్రశాంత్ కుమార్ సోమవారం సందర్శించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గ్రామంలో నిర్మించిన ఐహెచ్‌హెచ్ఎల్ మరుగుదొడ్లను, పల్లె ప్రగతిలో చేపట్టిన స్మశానవాటిక, డంపింగ్ యార్డులను పరిశీలించారు. డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం ప్రసాద్ రావు, సిబ్బంది ఉన్నారు.

అబద్ధాలు ప్రచారం చేయడం సరికాదు


కమ్మర్‌పల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

కమ్మర్‌పల్లి: రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డిపై ఎంపీ అర్వింద్, బీజేపీ నేత డాక్టర్ మల్లిఖార్జున్‌రెడ్డి అబద్ధపు ప్రచారాలు చేయడం సరికాదని, వాటిని వాళ్లే బయటపెట్టుకున్నారని కమ్మర్‌పల్లి మండల బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండలాధ్యక్షుడు దేవేందర్, చౌట్‌పల్లి సర్పంచ్ మారు శంకర్, కమ్మర్‌పల్లి సర్పంచ్ స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని చౌట్‌పల్లి నుంచి రంగారావుపేట వరకు రోడ్డు మేమే మంజూరు చేయించామని చెప్పుకున్న అర్వింద్, మల్లిఖార్జున్‌రెడ్డిలకు సోషల్ మీడియాలో ఇచ్చిన సమాధానంతో తేలిపోయిందని అన్నారు. బీజేపీ నేతలు రుణం రూపంలో వచ్చిన నిధులను పనులకు మంజూరు చేసినట్లుగా అబద్దపు ప్రచారం చేసుకుంటున్నారని మండి పడ్డారు. రోడ్డు నిర్మాణం కోసం కేంద్రానికి ప్రతిపాదించి ఉంటే అందుకు సంబంధించిన పత్రాలను చూపించాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ కుంట ప్రతాప్‌రెడ్డి, నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి


చిట్టాపూర్‌లో పంటను పరిశీలిస్తున్న అధికారులు

బాల్కొండ: మొక్కజొన్న పంటలో సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో మహెందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్టాపూర్‌లో సోమవారం ఆయన మక్క పంటను పరిశీలించారు. ఈసందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న నీటి నిల్వలను తట్టుకోదు కావున వెంటనే పాయలు, కాలువలు చేసి వర్షపు నీటిని బయటకు పంపాలన్నారు. నీరసంగా ఉండి వేరు ద్వారా పోషకాలను తీసుకోని మొక్కజొన్న పంటకు ఎన్.పీ.కే లేదా 19:19:19 లేదా 13.0.45 కేజీ ఎకరానికి స్ప్రే చేసుకోవాలన్నారు. నానో యూరియా ఎకరానికి 300 ఎంఎల్ లేదా డీఏపీ 20 గ్రాములు లీటర్ నీటికి ఏదైన ఒకదాన్ని పిచికారి చేయాలన్నారు. ఎదుగుదల లోపించిన పంటకు ఎకరానికి 20కిలోల యూరియా, 15కిలోల పోటాష్ కలిపి అందించాలి. రైతులు సకాలంలో చర్యలు చేపడితే అధిక దిగుబడి సాధ్యమవుతుందన్నారు.

ఆర్టీసీ సిబ్బందికి పురస్కారాలు అందజేత


ఆర్టీసీ సిబ్బందికి పురస్కారాలు అందజేస్తున్న ఆర్ఎం జానీరెడ్డి

ఖలీల్‌వాడి: నిజామాబాద్ ఆర్టీసీ రీజినల్ పరిధిలోని డ్రైవర్లు, కండక్టర్లుకు త్రైమాసిక పురస్కార అవార్డులను ఆర్ఎం జానీరెడ్డి సోమవారం అందజేశారు. ఆర్టీసీలో డ్రైవర్లు, కండక్టర్లు చేసిన పనులకు గుర్తింపుగా ఈ అవార్డులు అందజేస్తున్నట్లు ఆర్ఎం తెలిపారు. నిజామాబాద్ రీజినల్ పరిధిలో 13మంది డ్రైవర్లు, ఏడుగురు కండక్టర్లు, ముగ్గురు మెకానిక్‌లకు అవార్డులు అందజేశారు. డిప్యూటీ ఆర్ఎం(ఆపరేషన్) సరస్వతి, డిపో మేనేజర్లు ఆనంద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బాల్కొండలో శాంతి ర్యాలీ

బాల్కొండ: మండల కేంద్రంలో సోమవారం ఉమ్మడి బాల్కొండ రిజినియల్ ఫాస్టర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. మణిపూర్‌లో జరిగిన దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహించామన్నారు. నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ, అంబేడ్కర్‌కు వినతి ప్రతం అందజేశారు. అలాగే తహసీల్దార్ వినోద్‌కు వినతిపత్రం అందజేశారు.

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

బాల్కొండ: మెండోరా మండలం సోన్‌పేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను సోమవారం మెండోరా ఎంపీపీ సుకన్య, జెడ్పీటీసీ తలారి గంగాధర్‌లు ప్రారంభించారు. సర్పంచ్ ప్రకాశ్, కోఆప్షన్ సభ్యుడు బాబా, ఆరుణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పసుపు పంట పరిశీలన


పసుపు పంటను పరిశీలిస్తున్న అధికారులు

బాల్కొండ: ముప్కాల్ మండలం వెంచిర్యాల్ గ్రామంలో నీట మునిగిన పసుపు పంటను సోమవారం పసుపు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ముందుగా పసుపు పంటలో వర్షపు నీరు నిల్వ ఉండకుండ చర్యలు తీసుకోవాలన్నారు. పోషకాల లోపం వలన ఆకులు పసుపు రంగులోకి మారితే వెంటనే నత్రజని, పోటాష్‌కు సంబందించిన ఎరువులను వాడాలన్నారు. దుంపకుళ్లు ఉన్న దగ్గర మెటలాక్సిల్ 3 గ్రాములు లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు, లీటర్ నీటికి కల్పి ఎకరానికి 200లీటర్ల నీటిని పిచికారి చేయాలన్నారు. రైతులు సకాలంలోనే చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు రోహిత్, సుమన్, రైతులు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం..

■ శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుటుంబసభ్యులు శివాలయంలో పంచామృతంతో అభిషేకం చేశారు. ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహించారు. కౌన్సిలర్ రమేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సినిమాలు — తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – బేబి – 11.00, 6.20
ఓపెన్ హైమర్ (ఇంగ్లీష్) – 2.30
రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహనీ (హిందీ) – 9.50
స్క్రీన్-2 – బ్రో (తెలుగు) – 10.50, 1.45, 4.40, 7.35, 10.30
స్క్రీన్-3 – బ్రో (తెలుగు) – 10.20, 1.15, 4.10, 7.05, 10.00
స్క్రీన్-4 – బ్రో (తెలుగు) – 9.10, 12.05, 6.35, 9.30
రాఖీ జౌర్ రాణీ కీ ప్రేమ్ కాహనీ (హిందీ) – 3.00

క్లుప్తంగా

ధరలను తగ్గించాలి



నందిపేట్ (ఆర్మూర్): నిత్యవసర ధరలు పెరగడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ధరలను తగ్గించాలని ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ వసంతరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకులు గంగాధర్, రాజలింగం వంజరి గంగాధర్, దేవన్న, లక్ష్మన్న, కుశన్న పాల్గొన్నారు

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

రుద్రూర్/వర్ని: కొత్త పట్టా పాస్‌బుక్కులు పొందిన రైతులు, ఇదివరకు పట్టా పాస్‌బుక్ ఉండి దరఖాస్తు చేసుకోని రైతులు, పోడు భూమి పట్టాలు పొందిన రైతులు రైతుబీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నగేష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టా పాసుబుక్కులు పొందిన 18 నుంచి 59ఏళ్లలోపు రైతులు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం, పాస్‌బుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ జత చేసి, ఆగస్టు 5లోపు స్థానిక మండల విస్తీర్ణాధికారిని సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు.

పౌర హక్కుల దినోత్సవం

రుద్రూర్: పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్సై బాల్‌సింగ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌరహక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలన్నారు. ఏమైనా వివక్ష లాంటి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీటీసీ ఉమారాం బాబు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిలు, హాస్టల్ వార్డెన్ నరహరి, జీపీ కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



బోధన్: పట్టణంలోని ఆర్డీవో ఆఫీసులో వీవీ ప్యాట్, ఈవీఎంల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేశారు. సోమవారం కార్యాలయానికి వచ్చిన ప్రజలకు, అధికారులు వీవీప్యాట్, ఈవీఎంల వినియోగాన్ని ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు.

బోధన్ పోలీస్ స్టేషన్ తనిఖీ



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఏసీపీ విజయ్ సారథి తనిఖీ చేశారు. ఠాణాలోని రికార్డులను పరిశీలించి, ఇటీవల నమోదైన కేసులు వివరాలతో పాటు సిబ్బంది వివరాలను సీఐ ప్రేమ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టేలా పలు సూచనలు చేశారు.

కార్మిక గర్జనను విజయవంతం చేయాలి



బాల్కొండ: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 4న ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్మిక గర్జనను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర నాయకుడు ముత్తెన్న పిలుపునిచ్చారు. ముప్కాల్‌లో సోమవారం గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అరవింద్, పండరి, గంగాధర్, లత, సంగీత, రమ్య, రాధ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బృహత్ పల్లెవనం పరిశీలన

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్‌లో ఏర్పాటు చేసిన బృహత్ పల్లెవనాన్ని మెండోరా ఎంపీడీవో శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. వనంలో గతలో నాటిన వెయ్యి ఈత మొక్కలను పరిశీలించి, ఎండి పోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలన్నారు. కలుపు మొక్కలు లేకుండ నివారించాలన్నారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

శాంతిభద్రతలపై సమావేశం

బోధన్: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం డివిజన్‌లోని పోలీసు అధికారులతో ఆర్డీవో రాజాగౌడ్ శాంతిభద్రతల అంశంపై సమావేశం నిర్వహించారు. సమస్యాత్మక ప్రాంతాల వివరాలను తెలుసుకున్నారు. ఆర్డీవో, ఏసీపీ విజయ సారథి, సీఐలు, ఎస్సైలున్నారు.

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికుడు రాజేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి సోమవారం రాకేష్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సహాయంతోపాటు నిత్యావసర సరుకులను అందజేశారు. పాలెపు రాజు, సురేష్ రెడ్డి, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోను కలిసిన విశ్రాంత ఉద్యోగులు

బోధన్: బోధన్ నూతన ఆర్డీవో రాజాగౌడ్‌ను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను సన్మానించారు. సంఘ సభ్యులు రాజేశ్వర్‌రావు, మురహరి, సాయిలు, ఇస్మాయిల్, నర్సింలు, పాల్గొన్నారు.

కదనభేరిని జయప్రదం చేయండి

నవీపేట: హైదరాబాద్‌లో నేడు ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించే కధన భేరిని జయప్రదం చేయాలని ఏబీవీపీ భాగ్ కన్వీనర్ ప్రణయ్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నాయకులు బిట్టు, వెంకట్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవీపేట: మండలంలోని బినోల గ్రామానికి చెందిన భూమేష్ కుమారుడు రుద్రాన్ష్ ఇటీవల పాముకాటుతో మృతిచెందాడు. సోమవారం బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్‌రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి సన్మానం

రుద్రూర్: కోటగిరి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్సై సందీప్‌ను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. మనోహర్, అయ్యూబ్, ఖాదర్, భూమయ్య పాల్గొన్నారు.

బాల్కొండ: ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత సునీల్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ముప్కాల్ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి, నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను సన్మానించారు.

బోధన్: పట్టణంలోని ఎల్ఐసీ బ్రాంచ్‌లో మిలింద్ కుమార్ 32ఏళ్లపాటు డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించగా, త్వరలో పదవీ విరమణ పొందనున్నారు. ఈసందర్భంగా సోమవారం ఆయనను ఎల్ఐసి బ్రాంచ్ అధికారులు, సిబ్బంది సన్మానించి, ఆయన సేవలను కొనియాడారు.

ఆరోగ్యంపై అవగాహన సదస్సు

ఎడపల్లి(బోధన్): మండలంలోని పోచారం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బాలబాలికలకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఎం శుభశ్రీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

వేల్పూర్: మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలకు సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. మహిపాల్, రాములు, నాగధర్‌రెడ్డి ఉన్నారు.

ఎడపల్లి(బోధన్): ఎడపల్లికి చెందిన సత్యవ్వ అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. సోమవారం చికిత్స కోసం రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసీ కాపీని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే షకీల్ అందజేశారు.